TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 59 | 21 సోమవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

తీవ్ర వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం

- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు
- సెప్టెంబర్ 24న పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉండటంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో స్పష్టం చేసింది. ...మిగతా 2 లో...



స్కూళ్లు తెరిచిన రోజే యూనిఫామ్ ఇవ్వాలి..

అధికారులకు సీఎం ఆదేశాలు



విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫామ్ మరింత ఆకర్షణీయమైన రంగు ల్లో ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే యూనిఫామ్, ఇతర సామగ్రిపై ఆయన శనివారం స మీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ సూల్ పిల్లలకు ఒక జత యూనిఫామ్ పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫామ్‌ను నెలాఖరులోగా అందజేస్తామని అధికారులు తెలియజేశారు.స్థానిక సేవలను పొందండి ఎకేజీబీవీ, మాడల్ సూల్ విద్యార్థులకు రెం డు జతల యూనిఫామ్‌లు అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు, సామగ్రి పంపిణీ పూర్తయిందని వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం స్కూళ్లు తెరిచిన రోజే యూనిఫామ్, ఇతర సామగ్రి విద్యార్థులకు అం దేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు

ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం...



అవకాశం ఉన్నా కరెంట్ ఇవ్వకుండా లేని కరవును సృష్టిస్తున్నారంటూ హరీశ్ రావు ఫైర్

- 24 గంటల కరెంట్ పోయి 6-7 గంటలకే పరిమితమైందని విమర్శలు
- మూడు పంటల నుంచి రైతుబంధు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ
- పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరిక

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకృతి విపత్తు అయిన ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కరెంట్ కోతలు విధిస్తూ, నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని, రాష్ట్రంలో లేని కరవును సృష్టిస్తోందని ఆరోపించారు.యాదాద్రి భువన గిరి జిల్లా మోత్కూరులో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడారు.
...మిగతా 2 లో...

దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. ఆయన మాటలు నమ్మొద్దు: మంత్రి పొంగులేటి



- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు
- దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా

దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తా మని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ...మిగతా 2 లో...

బ్రేకింగ్.. విదేశాంగ శాఖ మంత్రికి 'సర్' నోటీసు..!

కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా.. సామాన్యుల నుంచి రాజకీయ ప్రముఖులు, కేంద్ర మంత్రులు కూడా నోటీసులు ఎదుర్కొంటున్నారు. తాజాగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్ కూడా నోటీసులు అందుకున్నారు. ఢిల్లీలో సర్ ప్రక్రియలో భాగంగా ఆదివారం జై శంకర్ ఆయన సతీమణి క్యాకో జై శంకర్‌కు ఈ లేఖలు అందాయి. వీరితో పాటు సీబీఐ డైరెక్టర్, మాజీ ఆర్మీ అధికారులు సర్ నోటీసులు అందుకున్నారు.ఓటరు జాబితాలో సవరణలో భాగంగా దేశవ్యాప్తంగా పలువురు సర్ నోటీసులు అందుకుంటున్నారు. ఢిల్లీలో ఆదివారం కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌కు కూడా నోటీసు వచ్చాయి. 2002 ఢిల్లీ ఓటరు జాబితాలో జై శంకర్, ఆయన భార్య పేరు లేవు. దాంతో, ఓటరు జాబితాలో అవసరమైన మార్పుల కోసం సరైన ధ్రువ పత్రాలు సమర్పించాలని వీరికి ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చింది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఆయన కుటుంబ సభ్యులకు బీఎల్‌వోలు సర్ నోటీసు ఇచ్చారు.తాజాగా సర్ నోటీసు అందుకున్న వారిలో ఆర్మీ మాజీ అధికారి ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య.. సుప్రీం కోర్టు మాజీ న్యాయవాది రంజన దేశాయ్, ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు. 'విదేశాంగ మంత్రి సహా పలువురు అధికారులు, మాజీ న్యాయవాది, వారి కుటుంబ సభ్యుకు సిస్టమ్ ఆధారిత నోటీసులు అందించాం. ఈసీఐఎన్ఈటీలో వీరు తమ వివరాలను సరి చేసుకోవాలని కోరాం' అని ఢిల్లీ ఎన్నికల అధికారి వెల్లడించారు.





రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. బాబు ముందు పిల్లి..

కేటీఆర్ సెటైర్లు



'రేవంత్‌రెడ్డీ గుర్తుపెట్టుకో.. జూరాల ఆయకట్టు కింద ఒక్క ఎకరా ఎండినా మీ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని, పరిణామాలు తీవ్రంగా ఉంటాయి' అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అవసరమనుకుంటే జూరాల నుంచి చివరి ఆయకట్టు వరకు ఉద్యమిస్తామని, రైతుల పక్షాన నిలబడుతామని తేల్చిచెప్పారు. నీళ్లు ఉన్నా, రైతుల కోసం వదిలిపెట్టాలనే సోయి ముఖ్యమంత్రికి లేదని విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ పాలమూరు బిడ్డ అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి నల్లమల పులి కాదని, చంద్రబాబు ముందు పిల్లి అని, అందుకే కృష్ణా జలాలను ఆంధ్రాకు వదిలి పెడుతున్నాడని మండిపడ్డారు శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు, వెలిగొండకు బ్రహ్మాండంగా వందల టీఎంసీల నీళ్లను వదిలిపెడుతున్నాడు కానీ పాలమూరుకు మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ...మిగతా 2 లో...

మన లెక్కలు తీస్తే ఎట్ల?.. మంత్రులు, ఎమ్మెల్యేల్లో

మొదలైన గుబులు..!

'చెరపకురా చెడేవు..' కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు ఈ సామెతను గుర్తు చేసుకుంటున్నారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంపై తప్పుడు ఆరోపణలతో బట్టకాల్చి మీదేసే వ్యవహారం వారిలో ఆందోళన కలిగిస్తున్నది. రెండు రోజుల క్రితం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎంతో భేటీ అయ్యి, ఈ వ్యవహారంపై సుదీర్ఘంగా చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

ఇప్పుడు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంపై, కేటీఆర్, హరీశ్‌రావుపై, వారి కుటుంబంపై భూముల విషయంలో చేస్తున్న రాజకీయ ఆరోపణలు భవిష్యత్తులో తమకు ముప్పు తెచ్చిపెట్టడం ఖాయమని వారు ఆందోళన వ్యక్తంచేసినట్టు సమాచారం. 'ఇప్పుడు వాళ్ల లెక్కలు తీస్తున్నాం.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి రేపు బీఆర్ఎస్ వాళ్లు మన భూముల లెక్కలు తీస్తే పరిస్థితి ఏంది?' అని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎంను ప్రశ్నించినట్టు తెలిసింది. 'వాళ్లు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి ఇప్పుడేమీ కాదు.. ...మిగతా 2 లో...

నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా..
- నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య



తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్తదీపిక

ఎల్ నినో ఎంత అబద్ధమో, బొగ్గు కొరత కూడా అంతే అబద్ధం : మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

వార్తా దీపిక న్యూస్ :

ఎల్ నినో పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఎల్ నినో ఎంత అబద్ధమో, బొగ్గు కొరత కూడా అంతే అబద్ధమని వెల్లడించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం తెలకంటి గూడెం గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానిది నేరపూరిత చర్య అని ఆరో పించారు. నీళ్లొచ్చినా కృష్ణా కింద పంటలు ఎందుకు ఎండబెడుతున్నారో సీఎం, మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు కృష్ణా నీళ్ల వాడుకున్నామని అబద్ధం చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రైతులకు ఏం సమాధానం చెపుతారని నిలదీశారు.గతంలోనూ కోమటిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పంటలు సాగుచేసుకోలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కేసీఆర్ వచ్చినంకనే పంటలు సాగుచేసుకుని, బ్రహ్మాండంగా పంటలు పండించుకున్నారని, గడిచిన మూడేండ్లుగా పంటలు ఎండబెడుతున్నరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా నాణ్యమైన విద్యుత్తు 24 గంటలు అందించామని గుర్తు చేశారు.యాదాద్రి, భద్రాద్రిలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్లు ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. నీళ్లు లేవని ఒకరు, బొగ్గు లేదని మరొకరు బండ్ పెడుతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను ఇబ్బందులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. ఓట్లేసి ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.



ట్రాన్స్‌జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ లకు చెరో 8 ఎంపీ స్థానాలు ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులపై దాడులు చేస్తున్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ హరీష్ రావు ప్రైవేటు ప్రాపర్టీపై దాడి చేయడానికి వెళ్లారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పి మరీ వెళ్తుంటే డీజీపీ ఏం చేస్తున్నారు. ఎంపీలు చేయాల్సిన పని ఇదేనా...? అని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.ప్రపంచ పటాలు పరిశీలించండితెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ అనే ఎమ్మెల్యే పోలీసుల సహాయంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి వెళ్లారు. పోలీసు బందోబస్తుతో హరీశ్ రావు పొలాలకు కాంగ్రెస్ వాళ్లను పంపించారు. సీఎం ప్రైవేటు ఆస్తుల వద్దకు వెళ్తే ఊరుకుంటారా..? ప్రజలు మిమ్మల్ని అధికార పీఠం మీద కూర్చోబెట్టింది ఇందుకేనా..? తెలంగాణలో భూ దందా నడుస్తోంది . తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పార్లమెంట్ నియోజకవర్గం గద్వాలలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళిత కుటుంబంపై దాడి జరిగింది. ట్రాన్స్ జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు. ట్రాన్స్ జెండర్లు కనీసం పోలీసులు చెప్పింది పాటిస్తున్నారు. ఎంపీలకు కేంద్ర ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోంది. ఒక్కో ఎంపీకి 8 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ప్రతి సంవత్సరం రూ.5 కోట్లు ఎంపీ ల్యాడ్స్ కింద నిధులు ఇస్తుంది. ఎంపీలు పార్లమెంట్ లో మాట్లాడాలి. తెలంగాణ ఉద్యమంలో మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎక్కడ వున్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు.

టీడీపీ కార్యాలయంలో గణనాథుడి లడ్డూ వేలం.

రూ .60,116కు దక్కించుకున్న కిలారు హరికృష్ణ.

నందిగామ, సెప్టెంబర్ 20 (ప్రజా వీక్షణం)

నందిగామ పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా స్వామివారి చేతిలోని లడ్డూ ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కమ్మవారిపాలెంకు చెందిన కిలారు శ్రీనివాసరావు (వాసు) తనయుడు కిలారు హరికృష్ణ రూ.60,116కు లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డే ప్రమాదకరం...

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో జరుగుతున్న సర్వేలన్నీ కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్నాయని, అందుకే కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు.“అవకాశం ఉన్నప్పటికీ విద్యుదుత్పత్తి చేయకుండా బొగ్గు కొరత అనే సాకుతో కరెంట్ కోతలు విధిస్తున్నారు. కేసీఆర్ గారి హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు కేవలం 6-7 గంటల నాణ్యత లేని విద్యుత్ మాత్రమే వస్తోంది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా నదిలో నీళ్లున్నా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి లిఫ్టులను ఆన్ చేయడం లేదు,” అని హరీశ్ రావు మండిపడ్డారు.మూడు పంటల నుంచి రైతుబంధు నిధులు విడుదల చేయలేదని, కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తుచేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిపై ప్రమాణం చేసి కూడా సీఎం రేవంత్ రెడ్డి దేవుణ్ని మోసం చేశారని ఆరోపించారు. బాండ్ పేపర్లపై ఇచ్చిన 420 హామీలు, గొర్రెల పంపిణీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ఊసే లేదని విమర్శించారు. తనను ప్రశ్నించినందుకు పిట్ట బెదిరింపులకు పాల్పడితే భయపడేది లేదని, ఆయన సంగతి చూస్తామని హెచ్చరించారు.“కేసీఆర్‌పై బురద చల్లితే రైతులకు న్యాయం జరగదు. పాలించడం చేతకాకపోతే నుదుటిపై ‘నామమ్’ రాసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలి” అని హరీశ్ రావు హితవు పలికారు.

రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. బాబు ముందు పిల్లి.. కేటీఆర్ సెటైర్లు

మొదటిపేజీ తరువాయి

కరెంట్ కోసం ముఖ్యమంత్రి సొంత ఊరైన కొండారెడ్డిపల్లి రైతులు ధర్నా చేయడం రేవంత్‌రెడ్డికి సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు వచ్చింది అంటూ నిప్పులుచెరిగారు. ఈ సర్కార్‌కు యూరియా ఇచ్చే తెలివి లేదు.. రైతుబంధు చేసే తెలివి లేదు.. రుణమాఫీ చేసే తెలివి లేదు.. ఆఖరికి నీళ్లు ఇచ్చే తెలివి కూడా లేదని ఎద్దేవా చేశారు. ‘జూరాల, ఆల్మట్టి, నారాయణపూర్‌లో ఉన్నాయి.. కింద శ్రీశైలంలో ఉన్నాయి.. పక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కూడా మీ పార్టీయే కదా! రేవంత్ రెడ్డీ.. నీకు చేతనైతే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయ్.. లేదా మమ్మల్ని పంపు.. మా రైతులకు నీళ్లు విడుదల చేయండి అని అడుగుతాం’ అని చెప్పారు. తమకు రైతు ప్రయోజనం ముఖ్యమని, రాజకీయ ప్రయోజనం కాదని కేటీఆర్ స్పష్టంచేశారు. జూరాల ఆయకట్టు కింద ఉన్న వనపర్తి జిల్లాలో నీళ్లు సరిగ్గా రాక పంటలన్నీ ఆగమైపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూరాలలో మొత్తం కాలమయిన తర్వాత ఇప్పటివరకు కేవలం మొత్తం కలిపి 18 టీఎంసీల నీళ్లు మాత్రమే ఇచ్చారని ధ్వజమెత్తారు. తన గురువు చంద్రబాబు కోసం మాత్రం 100 టీఎంసీలు వదిలిపెడ్తున్నాడని విమర్శించారు. కల్వకుర్తి పంపులు కూడా సరిగ్గా ఆన్ చేయలేదని మండిపడ్డారు. ఐదు పంపులు ఉంటే ఎన్నడూ ఏ ఒక్క రోజు కూడా 3 పంపులు కూడా సరిగ్గా నడుపలేదని ధ్వజమెత్తారు. ఇక కల్వకుర్తి కింద పది టీఎంసీలకు మించి నీళ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. జూరాలలో నీళ్లు ఉన్నా పైనుంచి ఇన్‌ఫ్లో లేక నీళ్లు వదలడం లేదని సీఈ చెప్పారని కేటీఆర్ తెలిపారు. తొక్కుకుంటూ వచ్చిన, పండబెట్టి తొక్కుతా అని ఎప్పుడూ డైలాగ్‌లు కొట్టే ముఖ్యమంత్రి, నిజంగానే పాలమూరులో వ్యవసాయాన్ని పండబెట్టిండు.. ఇక్కడి రైతులను తొక్కుతున్నడు. నీళ్లివ్వకుండా వారి బతుకులను ఆగం చేస్తున్నడు. కానీ మేము వదిలిపెట్టం.. గీ డ్రామాలతోటి తప్పించుకుంటావని అనుకుంటున్నావేమో.. రైతులను గోసపెట్టే సర్కార్ తాటతీస్తం.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ 90శాతం నిర్మిస్తే.. దాన్ని ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోతున్నది. మరో 400 మీటర్ల కాలువ తవ్వితే కొడంగల్ దాకా నీళ్లు పోతయ్. కానీ సీఎం రేవంత్‌రెడ్డికి అది ఇష్టం లేదు. ఒకవేళ పూర్తి చేస్తే కేసీఆర్‌కు ఎక్కడ పేరొస్తదోనని.. నీళ్లు రానీయ అని పట్టుబడుతున్నడు. ఆంధ్రాకు మాత్రం కృష్ణా నీళ్లను వదిలిపెడ్తున్నడు.

రానున్న మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే, ఆది, సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఉదయం ఉత్తర అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది సోమవారం (సెప్టెంబర్ 21) నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా, మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది.బుధవారం ఉదయానికి ఈ వాయుగుండం ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలోకి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 24న తెలంగాణలోని మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ ప్రత్యేకంగా హెచ్చరించింది. అలాగే ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా మరికొన్ని జిల్లాల్లో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వివరించింది. గడిచిన 24 గంటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో అత్యధికంగా 13.9 సెం.మీ., ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మన లెక్కలు తీస్తే ఎట్ల?.. మంత్రులు, ఎమ్మెల్యేల్లో మొదలైన గుబులు..!

మొదటిపేజీ తరువాయి

మనం అధికార పక్షంలో ఉన్నాం, ప్రజలకు ఏం సమాధానం చెప్తాం’ అని నిలదీసినట్టు తెలిసింది. మనందరికీ నిబంధనలకు విరుద్ధంగా భూములు లేవా? వాటి గురించి ఏం చేద్దాం? అని ప్రశ్నించినట్టు సమాచారం. అందరికీ ఎక్కడో ఒక చోట చిన్నదో, పెద్దదో ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని, ఇది ప్రస్తుత కాలంలో కామన్‌గా మారిపోయిందని అన్నట్టుగా తెలిసింది. బీఆర్ఎస్ వాళ్లు మనందరి ఫామ్‌హౌస్‌ల లెక్కలు తీసి ప్రజల ముందుపెడితే ఎలా? అని ప్రశ్నించినట్టుగా సమాచారం.కొత్త చట్టాలను పరిశీలించండి ఎలాగూ మన ప్రభుత్వం మరోసారి వచ్చే పరిస్థితిలేదని, వచ్చేది పక్కాగా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆ తర్వాత తమ పరిస్థితి ఏందని ప్రశ్నించినట్టు తెలిసింది. ఈ భేటీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తీరును ఇద్దరు మంత్రులు ఎండగట్టినట్టుగా తెలిసింది. ‘కేసీఆర్ కుటుంబం భూముల వివాదంలో మీరు అనుసరిస్తున్న విధానం తప్పుగా అనిపిస్తున్నది’ అని కుండబద్దలు కొట్టినట్టు తెలిసింది. దీనిపై పునరాలోచన చేసుకోవాలని, లేనిపక్షంలో తమ ప్రభుత్వానికి, పార్టీకి ఉరితాడై బిగుసుకుంటుందని, దళితులతో పెట్టుకోవడం మంచిది కాదని తేల్చి చెప్పినట్టుగా తెలిసింది. వెయ్యి ఎకరాలన్నారు.. ఉన్నది 67 ఎకరాలే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం భూవిస్తీర్ణంపై సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు సైతం ఈ భేటీలో చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని ప్రస్తావించారని తెలిసింది. ‘ఎన్నికల సమయంలో, నెలరోజుల కిందటి వరకూ మీరే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వెయ్యి ఎకరాలంటూ ప్రచారం చేశారు. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా 67 ఎకరాలు మాత్రమేనని లెక్కలతో సహా చెప్పారు. ఇదేం విధానం, ఏం చెప్పదలుచుకుంటున్నారు?’ అని ప్రశ్నించినట్టు తెలిసింది. మీరే వెయ్యి ఎకరాలని ఆరోపించి, ఇప్పుడు మీరే మీ నోటితో 67 ఎకరాలని ఎలా చెప్తారని నెటిజన్లు సైతం ప్రశ్నిస్తున్నారు. మీరే కేసీఆర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చారని అన్నట్టు తెలిసింది. ఇలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వారించినట్టు సమాచారం.

దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం.. ఆయన మాటలు నమ్మొద్దు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన ‘దొర’ కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. “ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది” అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.


నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు: కవిత

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన ‘పాంచజన్య సంకల్ప సభ’లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేద్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను” అని కవిత ఉద్ఘాటించారు.ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

TGTEL/26/A5513
వార్త దీపిక

వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న చింత సాయినాథ్





సంగారెడ్డి, సెప్టెంబర్ 2 వార్తా దీపిక న్యూస్ :

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని పలు వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ సందర్శించారు. ప్రగతి అసోసియేషన్, వసంత్‌నగర్, పోతిరెడ్డిపల్లి వివేకానంద యూత్, వివేకానందనగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులు, యువత సాయినాథ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పేలా నిర్వహిం చుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లాడే మల్లేశం, శ్రవణ్ రెడ్డి, మోహన్ సింగ్ నాయక్, వెంకట్, మల్లేశం గౌతమ్, దిలీప్, వాజిత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఆయా మండపాల వద్ద భక్తులు, యువకులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సంగారెడ్డి, సెప్టెంబర్ 20 వార్తా దీపిక న్యూస్ :

సంగారెడ్డి పట్టణంలోని రామాంజనేయ కాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు
ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వంశి యాదవ్ సతీష్ రెడ్డి ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా 51 మందితో మహిళలతో మంగళహారతి





సంగారెడ్డి, సెప్టెంబర్ 20 వార్తా దీపిక న్యూస్ :

సంగారెడ్డి: ప్రశాంత్ నగర్ కాలనీతో పాటు సంగారెడ్డి వాసుల ఆధ్యాత్మిక సమైక్యతకు వేదికగా శ్రీ సంజీవని ఉమామహేశ్వర శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అశోక్ కొత్తపల్లి, జ్యోత్స్న కొత్తపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు, కాలనీ వాసులు, సంగారెడ్డి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఎమ్మెల్సీ సి. అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాద పంపిణీని నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులను పలువురు అభినందించారు.



చలో కొడంగల్'' పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయడానికి భారీగా తరలిన ఎ=ా శ్రేణులు


సంగారెడ్డి, సెప్టెంబర్ 20 వార్తా దీపిక న్యూస్:

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత గారి పిలుపు మేరకు నిర్వహిస్తున్న "చలో కొడంగల్" పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయడానికి, సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలబ్గూర్ దయాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి ఎ=ా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహన సమూహంతో కొడంగల్‌కు తరలివెళ్లారు.పాంచజన్య సిద్ధాంతాల స్ఫూర్తితో, తెలంగాణ ప్రజల హక్కులు మరియు సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు.– కలబ్గూర్ దయాకర్ రెడ్డిసంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్



గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి





అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు

సంగారెడ్డి : సెప్టెంబర్ 20 వార్తా దీపిక న్యూస్ :

పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండలం బీరంగూడ. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, మైత్రి మెడోస్ కాలనీ,దుర్గా నగర్ కాలనీలో వివిధ అపార్ట్‌మెంట్స్ లో, మరియు పటేల్‌గూడ గ్రామ పరిధిలో విఆర్సి హోమ్స్ కాలనీలో,భ్రమరాంబిక మల్లికార్జున కాలనీలో ,సుజనా లక్ష్మీ ఫేస్ 2 కాలనీలో,సుజనా లక్ష్మి 3 టూ కాలనీలో, సుజనా లక్ష్మి ఫేస్ 4 కాలనీలో మరియు అరవిల్లు టౌన్షిప్ కాలనీలో ,బిహెచ్ఎల్ మెట్రో కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఈరోజు అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సందర్శించి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వీర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.

వినాయక చవితి సందర్భంగా వివిధ కాలనీల సొసైటీ నాయకులు, యువత మరియు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో గణేష్ మండపాలను ఏర్పాటు చేసి, గత వారం రోజులుగా గణనాథుని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడైన శ్రీ గణపతిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం మన సనాతన ధర్మంలో ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక సంప్రదాయమని అన్నారు. భక్తి, ఐక్యత, సేవా భావాలను పెంపొందించేలా గణేష్ ఉత్సవాలు కొనసాగడం అభినందనీయ మన్నారుఅనేక కాలనీలలో ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు సేవ చేయడం సంతోషక రమైన విషయమన్నారు. అన్నదానం, సేవా కార్యక్రమాలు మన సంప్రదాయాలలోని మానవతా విలువలను ప్రతిబింబిస్తాయని తెలిపారు.శ్రీ గణనాథుని కృపాకటాక్షాలు కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడతో పాటు అమీన్‌పూర్ మండలంలోని అన్ని కాలనీలు, గ్రామాల ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సమృద్ధులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు

భగవంతుని సేవలో ఎప్పుడు ఉంటానన్న డాక్టర్ శ్రీహరి



భగవంతుని సేవతో పాటు సమాజ సేవకు డాక్టర్ శ్రీహరి ప్రాధాన్యత ఇస్తూ భక్తులు చేపడుతున్న కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు వార్డ్ నెంబర్ 12 ప్రగతి నగర్ గణపతి మండపంలో ప్రత్యేక పూజలు, నిర్వహించి గణపతి మండపానికి 5000 రూపాయలు చందా రాశారు నిర్వహించడంతో పాటు అన్నదానం, పేదలకు సహాయం, వంటి కార్యక్రమాలను భక్తులు లకు నిర్వహిస్తున్నారు."మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో అవసరమైన వారికి అండగా నిలుస్తూ భగవంతుని ఆశీస్సులు పొందాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. భక్తి అంటే కేవలం ప్రార్థనలకు పరిమితం కాకుండా తోటి మనిషికి సహాయం చేయడమే నిజమైన భగవంతుని సేవ అని డాక్టర్ శ్రీహరి అన్నారు
ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సమాజానికి ఉపయోగపడుతున్నామనే సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ కాలనీవాసులు పాల్గొన్నారు

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు గారు

జహీరాబాద్, సెప్టెంబర్ 20 వార్తా దీపిక న్యూస్ :

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కౌన్సిలర్ లు అన్నపూర్ణ అశోక్ శేరి,యాకూబ్ , అబ్దుల్లా , నాయకులు మంజుల వెంకట్ ,ముత్యాల గణేష్ , వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు పట్టణంలోని పలు గణేష్ మండపాలను గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు, మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప గారు సందర్శించి,గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

దేవరకద్ర రహదారుల అభివృద్ధికి మరో ముందడుగు..

134 కోట్ల 98 లక్షల రూపాయల నిధులతో కీలక రహదారి పనులకు శంకుస్థాపనలు...

వార్తా దీపిక న్యూస్ :

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని మినిగోనిపల్లి వద్ద కీలక రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర ఆర్అండ్బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి , స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.దేవరకద్ర నుంచి మినిగోనిపల్లి, గుడిబండ, ముచ్చింతల, తిరుమలాపూర్, దాసర్పల్లి, గూడూరు మీదుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం వరకు, అలాగే కురుమూర్తి దేవస్థానం నుంచి వెంకంపల్లి, పేరూరు, ముత్యాలంపల్లి, వర్నే వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.103 కోట్ల 54 లక్షల రూపాయల నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి--44 నుంచి పొన్నకల్, నందిపేట్, జీనుగురాళ్ల, డోకూర్ మీదుగా దేవరకద్ర వరకు రహదారి నిర్మాణ, మరమ్మతుల పనులకు రూ.13 కోట్ల 43 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే భూత్పూర్ చౌరస్తా నుంచి భూత్పూర్, కొత్తమొల్గర, వెలికిచర్ల, భట్టుపల్లి తండా మీదుగా కర్వేన వరకు రహదారి విస్తరణ, మరమ్మతు పనులకు రూ.18 కోట్ల 1 లక్ష రూపాయల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ మూడు ప్రధాన రహదారి పనులకు మొత్తం 134 కోట్ల 98 లక్షల రూపాయల నిధులతో రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ రహదారి పనులు పూర్తయితే దేవరకద్ర నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం అందడంతో పాటు, ప్రజల ప్రయాణ సమయం తగ్గి, కురుమూర్తి స్వామి దేవస్థాన అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.మంత్రులకు ఘన స్వాగతం.అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు దేవరకద్ర నియోజకవర్గానికి విచ్చేసిన ఆర్అండ్బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కు దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



కలంతోనే కాదు.. రక్తంతోనూ ప్రాణరక్షణ!

టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినం సందర్భంగా బృహత్తర సేవా సంకల్పం

సంగారెడ్డి, సెప్టెంబర్ 20 వార్తా దీపిక న్యూస్ :

సెప్టెంబర్ 22న సంగారెడ్డి ఐబీలో భారీ రక్తదాన శిబిరం

ఉదయం 10:30 గంటలకు ప్రారంభం.. ప్రాణదాతలుగా నిలవాలని పిలుపు


"మన బలం.. మన కలం.. మన రక్తం.. ఒకరి ప్రాణం" నినాదంతో నిర్వహణ

స్ఫూర్తి నినాదం:

'మీరు చేసే ఒక్క రక్తదానం.. ఒక ప్రాణానికి పునర్జన్మ"

"మన బలం.. మన కలం.. మన రక్తం.. ఒకరి ప్రాణం"

సంగారెడ్డి :తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే - ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా ముఖ్య నేతలు పాల్గొంటున్నారు.ఈ నెల సెప్టెంబర్ 22వ తేదీన సంగారెడ్డి స్థానిక ఐబీ ప్రాంగణంలో ఈ శిబిరం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కానుంది. పుట్టినరోజు వేడుకలను కేవలం వ్యక్తిగత కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలనే సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రక్తదానమే మహోన్నత సేవ - నిర్వాహకుల పిలుపు:అత్యవసర వేళ ప్రాణరక్షణ: అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రక్తదాన ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.
యువత, జర్నలిస్టులు భాగస్వాములు కావాలి: సంపూర్ణ ఆరోగ్యవంతులైన యువత, పాత్రికేయ మిత్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఎల్లా ని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు.
సామాజిక బాధ్యత: రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావచ్చని వివరించారు.
కార్యక్రమ వివరాలు:కార్యక్రమం: బండారు యాదగిరి జన్మదిన సేవా కార్యక్రమం -- - రక్తదాన శిబిరం తేదీ: సెప్టెంబర్ 22



సమయం: ఉదయం 10:30 గంటల నుండి ప్రారంభం
వేదిక: ప్రభుత్వ ఐబీ (xదీ), సంగారెడ్డి
విజ్ఞప్తి: రక్తదానం చేయదలచిన వారు సకాలంలో హాజరై ప్రాణదాతలుగా నిలవాలని నిర్వాహక వర్గం కోరింది.

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేత

వార్తా దీపిక న్యూస్ :

బాపట్ల పట్టణం దగ్గుమల్లివారి పాలెం కు చెందిన దగ్గుమల్లి హర్ష ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రస్థాయిలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొంది,ప్రస్తుతం నివాసంలో కూడా చికిత్స తీసుకుంటున్న ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్గనైజేషన్ సభ్యులు ఆదివారం కొంత ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి,గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు ,కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్,పెదమళ్ల శ్రీకాంత్,భీమా కోటేశ్వరరావు,జోగి సువర్ణ రాజు,తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు విజయవంతం... ఎ వి రామ్మోహన్

కార్యదర్శి. ఎస్ జి ఎఫ్.

వార్తా దీపిక న్యూస్ :

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాక్సింగ్ ఎంపికలు కాగజ్ నగర్ లోని సిరిసిల్క్ ఎఫ్ కాలనీ, ముత్తు బాక్సింగ్ క్లబ్ లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఐ యాదవ్ గిరి , ఎస్ ఐ రమణ కుమార్ హాజరై క్రీడాకారులను అభినందించారు .ఈ కార్యక్రమం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.మధు గారు, వైర్మన్ శివకుమార్ నాయర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ మోహన్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో జరిగింది.ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఎ . వి.రామ్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్. శేఖర్ యాదవ్ మరియు కోచ్ లు గిరి, శివానంద్, సాయి కుమార్ ఈ ఎంపికలను నిర్వహించారు.



ప్రవేటు పాఠశాల యాజమాన్య సమస్యలు పరిష్కరించాలి

మండపేట జోనల్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

వార్తా దీపిక న్యూస్ :

రాయవరం సాయితేజ విద్యానికేతన్‌లో మండపేట జోనల్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మండపేట జోన్ పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 80 మంది పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎంఎస్ రావు అధ్యక్షత వహించారు. సమావేశం లో భాగంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, పాఠశాలల అభివృద్ధి, యాజమాన్య సమస్యలు తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పాఠశాలలు కొత్త విధానాలను అవలంబించాల్సిన అవసరాన్ని పలువురు ప్రతినిధులు వివరించారు. సమావేశంలో ప్రధానంగా మినిమమ్ ఫీజు, కాంపెన్సింగ్ నిబంధనలు, విద్యారంగంలో వస్తున్న నూతన ట్రెండ్స్, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మేనేజ్‌మెంట్ స్కిల్స్, పాఠశాలల్లో తప్పనిసరిగా నిర్వహించాల్సిన రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చ జరిపారు. అదేవిధంగా వివిధ పాఠశాలల యజమానులు తమ పాఠశాలల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సభ్యుల మధ్య చర్చించి, సాధ్యమైన పరిష్కార మార్గాలను సూచించారు. విద్యార్థులలో విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు స్పోర్ట్స్ మీట్స్ నిర్వహణ, విద్యార్థులకు మెడిటేషన్ తరగతులు నిర్వహించడం వంటి అంశాలపై కూడా సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతతను పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల మధ్య సమన్వయం పెంపొందించడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రెటరీ ఎన్..దత్తాత్రేయలు, ట్రెజర ఎంఎల్ చైతన్య, బుచ్చిరామా రావు, సిద్ధార్థముల్లారావు,మహర్షి రామరాజు,విజ్ఞాన్ రాంబాబు,వర్రే సత్యనారాయణ,ఎమ్ పి ఎస్ చిన్నా, సాయితేజ స్కూల్ యాజమాన్యం కే. సందీప్ రెడ్డి, భాను రేఖ తదితరులు పాల్గొన్నారు.



మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలి

వార్తా దీపిక న్యూస్ :

మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. సమస్యలను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా ఉద్యోగుల అర్హతలు సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా న్యాయం చేయాలని కోరారు. ఆదొత్త గూడెం, సత్తుపల్లి ఏరియాల సంయుక్త మైనింగ్ స్టాఫ్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మిరియాల రంగయ్య మాట్లాడుతూ.. మైనింగ్ స్టాఫ్ ఉద్యోగి అన్‌ఫిట్ అయిన సందర్భంలో అర్హతకు అనుగుణంగా సూటబుల్ జాబ్ కల్పించాలని కోరారు. ఓవర్‌మెన్, జూనియర్ మైనింగ్ ఆఫీసర్ల ప్రమోషన్లను వెంటనే పరిష్కరించాలని, ఉన్నత విద్యను అభ్యసించిన ఉద్యోగులకు నిబంధనల ప్రకారం ఎన్ఓసీలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మైనింగ్ సర్టిఫికెట్లు సాధించిన ఉద్యోగులకు అర్హత ఆధారంగా ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్లు కల్పించాలన్నారు. మైనింగ్ స్టాఫ్‌ను వారి అర్హతలకు విరుద్ధంగా ఇతర పనులకు వినియోగించకుండా చూడాలని భూగర్భ ఉపరితల గనుల్లో పనిచేసే జ్యూరిస్డిక్షన్ ఇన్‌స్పెక్టర్ల ఏరియా పరిధిని స్పష్టంగా నిర్ణయించాలని కోరారు. వివిధ కారణాలతో నిలిపివేసిన లేదా కట్ చేసిన ఇంక్రివెక్వార్టర్ల కేటాయింపు చేయాలని చదువుకున్న కార్మికులకు మైనింగ్ సూపర్‌ఎజరీ స్టాఫ్‌గా పనిచేసేందుకు అవసరమైరు. అదేవిధంగా సమ్మె నోటీస్ పై సంధించిన హక్కుల ను యాజమాన్యంతో చేసుకున్న అగ్రిమెంట్లను వివరించారు.అనంతరం నూతన మైనింగ్ స్టాఫ్ కమిటీని ఎన్నుకున్నారు. కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులుగా రాజారత్నం, కార్యదర్శిగా సాయి పవన్, సత్తుపల్లి ఉపాధ్యక్షులుగా సుశీల్ కుమార్, కార్యదర్శిగా సూర్యప్రకాష్ ను ఎన్నుకున్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో 9మందితో, సత్తుపల్లిలో 9మందితో కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి జి.వీర స్వామి, మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణ మూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జే.గట్టయ్య, ఉపాధ్యక్షులు కత్తర్ల రాములు, సత్తుపల్లి సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్, ఆఫీస్ బేరర్లు సందబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు భూక్య రమేష్, కమల్, నర్సింగరావు, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, మణుగూరు మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి సురేందర్, మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు, ముంజ శశికాంత్, ఇళ్ల గోపి, విక్టర్సన్, కే.వెంకటేశ్వర్లు, పి.శ్రీహరి, జి.విప్లవ క్రాంతి, ప్రభాకర, శివప్రసాద్, గోపాల కృష్ణ, శ్రీధర్, మనోహర్, దుర్గాప్రసాద్, దినేష్, నాగరాజు, ఇబ్రహీం, రాకేష్ తదితరు లు పాల్గొన్నారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984